www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 7 జనవరి 2023

5

చిత్తూరు



జగనన్న హరిత నగరాల పనుల పరిశీలన :కమిషనర్



చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో 'జగనన్న హరిత నగరాలు' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు పరిశీలించారు. నగర కమిషనర్ డా. జె అరుణ, ఏపీ అర్బన్ గ్రీన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీనియర్ ఆర్కిటెక్ట్ సత్యనారాయణ, ఎస్ఈ రాంబాబు, ఈఈ రమేష్ లు నగరంలోని గాంధీ విగ్రహ కూడలి, ఫౌంటైన్, ఎమ్మెస్సార్ కూడలి ప్రాంతాల్లో చేపట్టిన గ్రీనరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రధానమైన ఎమ్మెస్సార్ సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు, రైల్వే పై వంతెన ప్రాంతాల్లోనూ మొక్కలు పెంచడానికి సరైన ప్లానింగ్ అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈ ధనలక్ష్మి పాల్గొన్నారు.

సైకో పోవాలి... సైకిల్ రావాలి...!

గుడిపల్లి బహిరంగ సభలో చంద్రబాబు / పోలీసుల తీరు నిరసిస్తూ రోడ్డుపై నిరసన

ప్రజాశక్తి - గుడిపల్లి (చిత్తూరు జిల్లా)

చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో మూడు రోజుల పర్యటన ఉద్రిక్తతల నడుమే సాగింది. మూడో రోజు శుక్రవారం చంద్రబాబునాయుడు గుడిపల్లి మండలంలో పర్యటించారు. టిడిపి నాయకులు రైల్వే గేటు సమీపంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేసి క్రేన్ ద్వారా భారీ గజమాలను ఆయనకు అలంకరించారు. మూడు రోజుల తన పర్యటనకు అడుగడుగునా ఆటంకం కలిగించిన పోలీసుల తీరును నిరసిస్తూ చంద్రబాబు కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల అరాచకం వెనుక సైకో జగన్మోహన్‌రెడ్డి ఉన్నాడని, పోలీసులకు అసలు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో తనను అడ్డుకోడానికి సిగ్గనిపించడం లేదా? అని మండిపడ్డారు. మీరు ఎంత ఆపితే ప్రజలు అంతగా తిరగబడతారన్నారు. తనను శారీరకంగానే ఇబ్బంది పెడతారని, ప్రజల కోసం ప్రాణాలైనా ఇచ్చే సంకల్పం తనదన్నారు. వేలాదిమంది పోలీసులు వచ్చారని, మేమేమైనా టెర్రరిస్టులమా? నన్ను పంపేయాలని చూస్తే మిమ్మల్నే పంపిస్తా అని హెచ్చరించారు. వైసిపి నేతలు రోడ్డుషోలు, సభలు పెట్టుకోవచ్చా? అని ప్రశ్నించారు. సిఎం జగన్‌కు భయం పట్టుకుందని, హద్దులు దాటిన వాళ్లకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ప్రజాస్వామ్యంపై దాడిచేస్తే భూస్థాపితం చేస్తానన్నారు. పేదల రక్తం తాగే జలగ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తన ప్రచార రథానికి లైసెన్స్ ఉందన్నారు. తప్పుచేసిన



వాళ్లందరినీ బట్టలు విప్పి నడిరోడ్డుపై తిప్పే రోజు వస్తుందన్నారు. పుంగనూరు పుడింగికి కుప్పంలో పెత్తనం ఏంటన్నారు. నల్లచట్టాన్ని తీసుకొచ్చి తన నియోజకవర్గంలోనే తిరగకుండా చేశారని, వీటన్నింటికీ సమాధానం 2024లో ఉంటుందన్నారు. పోలవరం ముంచేశారని, కేవలం 20 కోట్ల రూపాయల హంద్రీనీవా పెండింగ్ పనులు చేయలేకపోతున్నారన్నారు. బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌కు, జగన్ తమ్మునికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తిరుపతి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, మాజీ ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 1ను వెంటనే ఉపసంహరించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్షం డిమాండ్

ప్రజాశక్తి–చిత్తూరుఅర్బన్

రాష్ట్రంలో జాతీయ, మునిసిపల్, పంచాయతీ రాజ్ రోడ్లపై ఎటువంటి ప్రదర్శన లకు, సభలకు అనుమతి ఇచ్చేదిలేదంటూ వై.ఎస్.ఆర్.సి.పి.ప్రభుత్వం జారీచేసిన నిరంకుశ ఉత్తర్వు నంబర్ 1 ని వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య అధ్యక్షత న అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బ్రిటిష్ కాలం నాటి1861 సంవత్సరం పోలీస్ చట్టం ప్రకారం నిరంకుశ ఉత్తర్వు 1 ని జారిచేయడం రాజ్యాంగం లోని హక్కులను హరించడమేనని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నగర కార్యదర్శి కాంజీవరం సురేంద్రన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజన్ లు మాట్లాడుతూ ప్రజల హక్కుల పై రాష్ట్ర ప్రభుత్వం దాడి, ప్రజల భావప్రకటన స్వేచ్ఛ హక్కును హరించడమేనని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య పౌర హక్కులు ను కాలరాయడానికి పూనుకొంటున్న వై ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వ ఉత్తర్వు ను తిప్పికొట్టాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి.సి.గోపీనాథ్, ఏ. ఐ.టి.యూ.సి. నగర కార్యదర్శి సత్యమూర్తిమణి, దళిత ప్రజాసంఘాల చైర్మన్



ధనుంజయ రావ్,ఎస్సి. ఎస్టీ. ఐక్యవేధిక జాతీయ నాయకులు మునస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులరా జు, రైతు సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం, కె.వి.పి.ఎస్.జిల్లా నాయకులు రాజశేఖర్, మహిళాసమాఖ్య నాయకురాలు విజయ గౌరి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దాసరి చంద్ర, డప్పు కాలాకారుల సంఘం నాయకులు జోసఫ్, గోవింద స్వామి లు పాల్గొన్నారు.



రేపు ఎపిపిఎస్‌సి పరీక్షలు : డిఆర్‌ఒ

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

జిల్లాల పునర్విభజన అనంతరం జిల్లాలో మొదటి సారిగా ఏ పి పి ఎస్ సి పరీక్షలను నిర్వహించనున్నామని, ఎలాంటి చిన్న పొరపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని డి ఆర్ ఓ యన్.రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం డి ఆర్ ఓ మీటింగ్ హాల్ నందు ఏ పి పి ఎస్ సి పరీక్షల విభాగం అదనపు సహాయక కార్యదర్శి వెంకటలక్ష్మి, సెక్షన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, లైజన్ ఆఫీసర్లతో ఈ నెల 8వ తేదీ (ఆదివారం) చిత్తూరు పట్టణంలో నిర్వహించునున్న ఏ పి పి ఎస్ సి పరీక్షల నిర్వహణ పై డిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ ఓ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన గ్రూప్ -1 ఉద్యోగాలకు ఏ పి పి ఎస్ సి ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నందున, చిన్న పొరపాటు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. చిత్తూరు పట్టణంలో 4 పరీక్షా కేంద్రాలైన విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కాలేజ్ ఓవర్ బ్రిడ్జి పక్కన మిట్టూరు, విజయం జూనియర్ కాలేజ్, ఆఫీసర్ లైన్ బాపు బాల భవన్, శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ (సీతమ్స్), అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ సెంటర్, తిరుపతి మెయిన్ రోడ్, మురుకంబట్టు లలో 2,192 మంది అభ్యర్థులకు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ తో పాటుగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా ఐ డి ప్రూఫ్ (డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డు, ఉద్యోగి అయితే ఎంప్లాయ్ ఐడి కార్డు) తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 90145 50850,90145 50897,76709 00913 ఈ నెంబర్లు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ పి పి ఎస్ సి పరీక్షల విభాగం సెక్షన్ అధికారులు, మాధవిలత, శ్రీనివాసులు రెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్,లు దేవేందర్, జీవరత్నం, వెంకటా చలపతి పాల్గొన్నారు.

వైద్య వృత్తి చాలా గొప్పది : కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

సమాజంలో వైద్య వత్తికి ఉన్నంత విలువ బహుశా ఎవరికీ ఉండదని అత్యంత విలువను ఇచ్చే ఈ వత్తికి సంబంధించిన చదువులు సంతప్తికరంగా ముగించుకొని సమాజసేవలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్తూరు సమీపంలోని మురకంబట్టులో గల అపోలో మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆప్రాన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వైద్యులు అత్యంత అరుదుగా ఉండేవారని ఇటీవల కాలంలో కొంత మెరుగుపడిన మరింత ఎక్కువ మంది వైద్య విద్యను అభ్యసించి సమాజంలో సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. సమాజంలో వైద్య వత్తికి వైద్యులకు ఉన్నంత గుర్తింపు ఎవరికి ఉండదని అటువంటి విలువైన వత్తికి సంబంధించిన చదువుకు అర్హులైనందుకు మిమ్మల్ని అభినందిస్తున్నా అని జిల్లా కలెక్టర్ అన్నారు. తొలుత కలెక్టర్ ఎం .హరి నారాయణన్, అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వినోద్ బట్, డీన్ ఆల్ఫ్రెడ్ ఆగస్టీన్, అపోలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేష్ రెడ్డిలు దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

7న పుంగనూరులో ఎంపీ పర్యటన

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీలో రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి శనివారం పర్యటించనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ అలీమ్‌బాషా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని 3, 7, 8 వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వార్డుల్లో పర్యటించి ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి పనులను తెలియజేస్తూ, సమస్యలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

కంబోడియా దేశంలోని వర్సిటీతో ఒప్పందం

ప్రజాశక్తి-క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలోని సౌత్ ఈస్ట్ ఏషియన్ స్టడీస్ విభాగపు ఆచార్యులు ఎం. పద్మజ కంబోడియా దేశంలోని యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియా తో పరిశోధన అంశాలలో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు వర్సిటీ ఉప కులపతి ఆచార్య కె.రాజారెడ్డికి అవగాహన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంబోడియా దేశంలోని ఆంగ్కోరు వాటి దేవాలయంలోని వివిధ శిల్పాలు పరిస్థితులు తిరుమలలోని వేంకటేశ్వర స్వామి గుడి కళారూపాలు సారూప్యం ఉన్నాయని పరిశోధన నిమిత్తం ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు.

యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ఏఆర్ విజయరావు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

నెహ్రూ యువ కేంద్ర చిత్తూర్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు స్థానిక టిటిడిసి సెంటర్లో జరిగిన నాయకత్వం -సామాజిక అభివద్ధి శిక్షణ శిబిరం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకురాలు ఏఆర్ విజయ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శిక్షణ పొందిన యువతి యువకులతో ఆమె మాట్లాడుతూ సామాజిక స్పృహ, సేవా భావం యువతలో పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధి కల్పన అధికారి జి. పద్మజ మాట్లాడుతూ ఉద్యోగాలకి కావలసిన నైపుణ్యాభివద్ధి తో పాటు మానసిక దధత్వం ఉంటేనే జీవితంలో విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నెహ్రూ యువ కేంద్ర చిత్తూరు జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ స్థానిక యువతకు ఉపాధి శిక్షణ విలువలను నేర్పించి దేశ భవిష్యత్తుకు ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే నెహ్రూ యువ కేంద్రల ముఖ్య



ఉద్దేశం అని అన్నారు. ప్రాంతీయ గణాంక అధికారి ఎంసి బాబు రెడ్డి మాట్లాడుతూ యువజన సంఘాల ఏర్పాటు గురించి యువతకు తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగిన ఈ శిక్షణ శిబిరం 40 మంది యువతి యువకులకు కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ పైన అవగాహన కల్పించడమే కాకుండా వివిధ నైపుణ్యాభివద్ధి కోర్సులకు సంబంధించి వివరించారు. ఈ శిబిరంలో పాల్గొన్న యువతకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది ఎస్ రాజకుమారి, టీ జానకి రామ్, హరీష్ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు ఉచితంగా విద్యుత్ మీటర్లు : డిఇ

ప్రజాశక్తి -కార్వేటినగరం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపడుతున్న జగనన్న కాలనీలోని ఇళ్లకు ఉచితంగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తామని విద్యుత్ డీఈ చిన్నరెడ్డెప్ప అన్నారు. శుక్రవారం డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆదేశాల మేరకు పద్మసరస్సు వద్ద నిర్మాణాలు చేపడుతున్న జగనన్న కాలనీని విద్యుత్ డీఈ సందర్శించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ జగనన్న గృహాలు పూర్తి చేసుకున్న వారు తమ ఆధార్ కార్డుతో పాటు గృహానికి సంబంధించిన పట్టాను జత చేసి దరఖాస్తులు చేసుకున్న 24 గంటల్లోనే విద్యుత్ మీటర్ ఏర్పాటు చేస్తామన్నారు. జగనన్న లేఅవుట్లలో ఇప్పటికే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు



ఏర్పాటు చేసి విద్యుత్ కొరత లేకుండా చూస్తున్నామని అన్నారు. డీఈ వెంట ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, వెంకటేష్, ధన్రాజ్, విద్యుత్ ఏఈ రియాజ్ బాషాఉన్నారు.

మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం



ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

స్థానిక దుర్గమ్మ దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిమ్స్‌పేట ప్రజల సౌకర్యార్థం ద్వారకనాథరెడ్డి మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ నందు సురక్షితమైన నీటిని తక్కువ ధరకు అందిస్తారన్నారు. వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు 17వార్డు వైకాపా ఇన్‌చార్జి ద్వారకనాధరెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ గుడి ఛైర్మెన్ కృష్ణమూర్తి, రమేష్‌లతో పాటు ఆలయ ఈవో మునిశేఖర్ పాలకవర్గ సభ్యుల సౌజన్యంతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవనాలను నాణ్యతతో పూర్తి చేయండి :కలెక్టర్

ప్రజాశక్తి - యాదమరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా యాదమర్రి మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్ లు, నాడు -నేడు పనులు, సచివాలయాల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో భూ రికార్డుల పరిశీలన (పి ఓ ఎల్ ఆర్ ను) క్షుణ్ణంగా పరిశీలించి, విఆర్ఓ లు అప్ లోడ్ చేసిన వివరాలను తహశీల్దార్లు పర్యవేక్షించాలని తెలిపారు. యాదమర్రి మండలంలో మొత్తం 24 రెవిన్యూ మండలాలలో డ్రోన్ ఫ్లై పూర్తయ్యిందని, గతంలో మూడు గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా ప్రస్తుతం 6 గ్రామాల్లో రీసర్వే జరుగుతున్నదని, తహశీల్దార్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై చిట్టి బాబు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, మండల విద్యాశాఖ అధికారి రుక్మిణి, పంచాయతీరాజ్ జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు :కలెక్టర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ గుడిపాల మండలంలో పర్యటించి నాడు - నేడు పనులను, సచివాలయాల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్తపార గ్రామ సచివాలయంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని సంక్షేమ పథకాల లబ్ధి పొందని వారు ఇంకనూ ఎవరైనా ఉండి అర్హత ఉన్నట్లయితే వారందరికీ పథకాలను అందజేయాలని సూచించారు. ఎంపిడిఓ ఉపేంద్ర, ఏఈ పి ఆర్ జయచంద్రారెడ్డి, డిటి మురళికష్ణ, మండల సర్వేయర్ గణేష్, ఎంఈఓ రాము నాయక్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని డి ఆర్ ఓ యన్.రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం డిఆర్ ఓ మీటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆదేశాల మేరకు ఈ నెల 26 న చిత్తూరు పోలీసు ఫెరడ్ గ్రౌండ్ నందు నిర్వహించే గణతంత్ర దినోత్సవం వేడుకల నిర్వహణపై వివిధ శాఖాధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 న చిత్తూరు పోలీసు ఫెరడ్ గ్రౌండ్ నందు నిర్వహించే బారత గణతంత్ర దినోత్సవం వేడుకలను సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాడానికి సహకరించాలన్నారు. గ్రౌండ్ నందు సీటింగ్, జ్ఞాపికలను, స్టేజి పై ఉన్న అధికారులకు స్నాక్స్ ను ఏర్పాట్లు చేయాలని చిత్తూరు తహశీల్దార్‌ను ఆదేశించారు. వివిధ శాఖలు ఏర్పాటు చే సే స్టాల్స్ ను, అదేవిధంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాలను సంబంధించి డిఆర్డిఏ పిడి పర్యవేక్షించాలన్నారు, గృహ నిర్మాణ ,వ్యవసాయ, డి ఆర్ డి ఎ,జెడ్పి, ఎస్.ఎస్. ఏ,ఫైర్ సర్వీస్, సివిల్ సప్లై స్త్రీ శిశు సంక్షేమ,మున్సిపాలిటీ సంబంధించిన శాఖలు శకటాలను ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ, పట్టు పరిశ్రమ, ఉద్యానవన, వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్డిఏ, డ్వామా, ఫైర్, పోలీసు,స్త్రీ శిశు సంక్షేమ, శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్, శకటాల ఏర్పాటు కు సంబంధించి నోడల్ ఆఫీసర్ డి.ఆర్.డి. ఏ పి.డి సంప్రదించాలన్నారు. గ్రౌండ్ నందు శానిటేషన్, తాగు నీరు, తాత్కాలిక మరుగు దొడ్లు ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్, డి.పి.ఓ. ను ఆదేశించారు. డి.ఆర్.డి.ఎ, హౌసింగ్ పిడిలు, తులసి, పద్మనాభం, జెడ్పీ.సి.ఈ.ఓ. ప్రభాకర్ రెడ్డి, డి.ఈ.ఓ. విజేంద్ర రావ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్ది రెడ్డి, డి.పి.ఓ లక్ష్మి , మున్సిపల్ కమిషనర్ ఆరుణా, జిల్లా వ్యవసాయ అధికారి మురళి కష్ణా పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలని గవర్నర్‌కు లేఖ

ప్రజాశక్తి -పుంగనూరు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి, హత్యాయత్న ఘటనపై స్పందించిన గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చారని శుక్రవారం వారు ఓ ప్రకటనలో తెలిపారు. లేఖ సారాంశం... పుంగనూరుకు చెందిన పారిశ్రామికవేత్త బి. రామచంద్రయాదవ్ రైతు సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లేందుకు డిసెంబర్ 4వతేదీ సదుం లో రైతుభేరి బహిరంగ సభ నిర్వహించాలని తలపెట్టారు. అయితే మంత్రి పెద్దిరెడ్డి పోలీసుల ద్వారా అడ్డుకున్నారు. రామచంద్ర యాదవ్‌ను పోలీసులు గృహ నిర్బంధం చేసి, సదుం వెళ్ళకుండా రైతులతో కలవకుండా అడ్డుకోవడంతో పుంగనూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి పెద్దిరెడ్డి రాజ్యాంగం అమలవుతోందని, పోలీస్ ప్రభుత్వ తీరు, పెద్దిరెడ్డి అరాచకాలపై మండిపడ్డారు. రామచంద్ర యాదవ్ రాజకీయంగా ఎదుగుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి ప్రోద్భలంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు 300 మంది ఇంటిపై దాడి చేసి ఆరుకార్లను ధ్వంసం చేసి బీభత్సం సష్టించి రామచంద్ర యాదవ్ కుటుంబాన్ని హతమార్చేందుకు హత్యాయత్నానికి ప్రయత్నించారు. స్థానిక పోలీసులు మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలతో స్పందించకపోవడంతో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కు ఫిర్యాదు చేయగా ఆయన తీవ్రంగా స్పందించి విచారణ,తగు చర్యలకు ఆదేశాలు ఇచ్చారు.

ఇండోర్ స్టేడియం పూర్తి చేయాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఇండోర్ స్టేడియం పనులు గడువు లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. ఇందిరా మైదానం వద్ద నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. పనులు చాలా ఆలస్యంగా జరుతుండడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని లేకుంటే బిల్లు మంజూరు చేయనని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఈ ఇండోర్ స్టేడియంలో షటిల్, కబాడి, బాస్కెట్ బాల్, జిమ్నాయిజం కోర్టులు ఉంటాయన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ఇండోర్ స్టేడియం ను క్రీడాకారులకు అందుబాటులో కి తెస్తామన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ భాలాజీ, అనిల్, కాంట్రాక్టర్ ఉన్నారు.

సస్యరక్షణతో మామిడిలో దిగుబడులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మామిడి పూతకు ముందే పొటాషియం నైట్రేట్ 10-15 గ్రాములు ఒక లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలని.. ఉద్యానవన శాఖ అధికారి వెంకటసౌజన్య సూచించారు. శుక్రవారం పుత్తూరు రూరల్ మండలంలోని కేబీఆర్ పురం గ్రామంలో మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవనశాఖ అధికారిణి మాట్లాడుతూ అధికారుల సూచనల మేరకు మందులు వాడాలని..అధిక మోతాదులో మందులు వాడినా ఉపయోగకరం ఉండదని.. దిగుబడులు తగ్గే అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో మామిడి రైతులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



ప్రజాశక్తి-యాదమరి: పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆరా తీశారు. శుక్రవారం మండల పరిధిలోని పత్రపల్లి ప్రాథమిక పాఠశాల, కొట్టాలం హైస్కూల్‌లో భోజనం తనిఖీ చేశారు. పత్రపల్లిలో భోజనం చేస్తున్న విద్యార్థులను మెనూ ప్రకారం అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులను పూర్తి సమాచారంతో పక్కాగా నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలోని గర్భిణులు, చిన్న పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఏఎన్ఎంను విచారించారు. తహశీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీవో శివరాజు, ఏఈ జయచంద్రారెడ్డి, ఎంఈవో రుక్మిణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లోపాలు గుర్తించడానికే విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వ ఆస్పత్రులలో లోపాలు గుర్తించి వాటిని మెరుగు పరచడానికే విజిలెన్స్ దాడులు నిర్వహించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తిరుపతి విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ తమ బందంతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆరోగ్యకేంద్రాల్లో మౌలిక వసతుల కొరత, భవనాల కొరతపై ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. లోపాలు ఉన్నట్లు గుర్తించి వాటిని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి మెరుగు చేయడానికి కషి చేస్తామన్నారు. ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, విజిలెన్స్ సిబ్బంది చెన్నారెడ్డి, విజయకుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఆఫ్కాన్ అతిథిగృహం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథిగహాల ప్రాంతంలో ఆఫ్కాన్ నిర్మాణ సంస్థ నిర్మించిన నూతన అతిథి గహాన్ని శుక్రవారం టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. పూజలు నిర్వహించిన అనంతరం సుబ్బారెడ్డి ఈ అతిథిగహం లోని 12 గదులకు సంబంధించిన తాళం చెవులను సంబంధిత అధికారులకు అందజేశారు. ఎస్టేట్ ఒఎస్డీ మల్లిఖార్జున, రెవిన్యూ ఎఈవో నారాయణ చౌదరి, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగ స్వామి పాల్గొన్నారు.

పాడియాట్రి ఇన్‌స్టిట్యూట్ చెన్నైలో ప్రారంభం



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ప్రపంచ శ్రేణి డయాబెటిక్ ఫుట్, పొడియాట్రీ ఇన్‌స్టిట్యూట్‌ను అత్యంత అందుబాటు ధరలో చెన్నయ్‌లో అనుభవశాలి డాక్టర్ రాజేష్ కేశవన్ ప్రారంభించారు. ఈ అత్యాధునిక సదుపాయంలో ఉన్న గెయిట్ ఎనాలిసిస్ ల్యాబ్‌ను పీ కె శేఖర్ బాబు ప్రారంభించారు. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా విగ్రహాన్ని రేఖా ఝున్‌ఝున్‌వాలా ఆవిష్కరించడంతో పాటుగా హైపర్ బేరిక్ ఆక్సిజన్ థెరఫీ (హెచ్‌బీఓటీ), ఆపరేషన్ థియేటర్, ఐసీయు కాంప్లెక్స్‌లను సైతం ప్రారంభించారు. దాదాపు 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 50కు పైగా పడకలు, రెండు ఆపరేషన్ థియేటర్లు, క్యాథ్‌ల్యాబ్‌తో పాటుగా 10 పొడియాట్రీ కన్సల్టేషన్ రూమ్‌లు సైతం పాదాల సమస్యలకు చికిత్సనందించడం కోసం అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులో ఉంటాయి.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



ప్రజాశక్తి-పుంగనూరు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయ యూటీఎఫ్ సంఘం కషి చేస్తుందని జిల్లా యూటీఎఫ్ నేతలు జగన్మోహన్ రెడ్డి, శంకర్‌రెడ్డి అన్నారు. 2023 సంవత్సరానికి గాను యూటీఎఫ్ సంఘం డైరీ, క్యాలెండర్లను స్థానిక బ్రాహ్మణ వీధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల ఎంఈవో వెంకటరమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమలమ్మ లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలు గురించి డైరీ లోచక్కగా పొందు పరిచారని, విద్యా రంగ పరిరక్షణకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి బలమైన మేధావులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు లు సామాజిక స్పహతో యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందన్నారు. అలాగే 2023లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అందరూ ఉత్తీర్ణత సాధించేలా అన్ని సబ్జెక్ట్స్ స్టడి మెటీయల్ తయారు చేయించి అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు అంజప్పయాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, రెడ్డెప్ప, సురేంద్రారెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పాలసముద్రం: నూతన ఎస్‌టీయూ క్యాలెండర్లను శుక్రవారం పాలసముద్రంలో ఎంపీపీ శ్యామల శివప్రకాష్‌రాజు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ సంఘం నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎస్టీయూ నాయకుడు కోదండయ్య, జిల్లా నాయకులు ఏలుమలై తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తల్లి తులసమ్మ అనారోగ్యంతో గురువారం మతి చెందారు. గ్రామంలో ఆమె మతదేహానికి శుక్రవారం టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి పి మోహన్ మురళి నియోజకవర్గం నాయకులు గంగయ్య రాయల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, సోమనాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

టీడీపీ నాయకుడు భాస్కరరెడ్డికి మాతృవియోగం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తల్లి తులసమ్మ అనారోగ్యంతో గురువారం మతి చెందారు. గ్రామంలో ఆమె మతదేహానికి శుక్రవారం టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి పి మోహన్ మురళి నియోజకవర్గం నాయకులు గంగయ్య రాయల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, సోమనాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

సేవలు అందించడానికే ఆధార్ కేంద్రాలు




ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రజలకు ఉత్తమ సేవలు అందించడానికే గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వం ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని డీఎం పురం, కత్తెరపల్లి సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు సేవలు అందించడానికే ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అదే విధంగా ప్రభుత్వం రెండు అడుగులు ముందుకేసి మరింత ఉత్తమ సేవలు అందించడానికి సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం మీ సేవా కేంద్రాలను మండల స్థాయిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి అధిక ధరలతో పేదలకు అందుబాటులో లేకుండా చేశాయని గుర్తు చేశారు. గ్రామీణ ప్రజలు పట్టణాలకు, మండల కేంద్రాలకు పరుగులు తీయకుండా తమ గ్రామాల్లోనే ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యదర్శులు ఎంపీపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ క్రిష్ణయాదవ్, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ధనశేఖర్, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కుప్పయ్య, నాయకులు లోకనాధనాయుడు, పద్మనాభరెడ్డి, పురంధర్, ఎంపీడీవో మోహన మురళీ, కార్యదర్శులు లక్ష్మి, గోపినాధ్ పలువురు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన



ప్రజాశక్తి-వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మత్తు పదార్థాలపై అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మంచి అలవాట్లు, మంచి స్నేహాలు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మంగళగౌరీ, కోఆర్డినేటర్ డాక్టర్ కె.శంకర్ రెడ్డి, అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి



ప్రజాశక్తి-యాదమరి: ఉపాధ్యాయులు విద్యా బోధనలో అంకితభావంతో పనిచేయాలని ఎంఈవో రుక్మిణి తెలిపారు. శుక్రవారం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. పాఠశాలలో రికార్డులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. సమావేశంలో సంఘ నాయకులు అమరనాథ్ శివప్రసాద్ సురేష్ రెడ్డి, గుణశేఖర్, సుబ్రహ్మణ్యం, కనకాచారి, మదన్‌మోహన్, శేఖర్, హిమబిందు, సురేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలే సేవాలయాలు..!

డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి



ప్రజాశక్తి-వెదురుకుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చారని.. సచివాలయాలే సేవాలయాలుగా మారాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని బ్రాహ్మణపల్లిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, మినరల్ వాటర్ ప్లాంట్‌ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సులభతరం చేసేందుకు, ప్రజల కష్టాలను తీర్చేందుకు పంచాయతీలలో మార్పులకు సీఎం ఈ సముదాయాలను తీసుకొచ్చారని తెలిపారు. అనంతరం కమ్మకండ్రిగ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అడిగారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు సుకుమార్, ఎంపీపీ బండి నాగరాణి, సర్పంచ్ శిరీష, ఎంపీటీసీ రమా సుబ్రహ్మణ్యం, సంతబైలు సర్పంచ్ రాజేశ్వరి పెద్దారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పేట ధనంజయరెడ్డి, వైసీపీ నాయకులు పద్మనాభరెడ్డి, మాంబేడు మాజీ ఎంపీటీసీ బండి రోసిరెడ్డి, రైతు సహకార సంఘ ఛైర్మన్ లోకనాథరెడ్డి, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల హాజరు శాతం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్పందన' కార్యక్రమంలో భాగంగా వచ్చిన అర్జీలపై ప్రత్యేక దష్టి సారించాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల హాజరు, సర్వీసుల శాతం పెంచాలని, సంబందిత అధికారులను కలెక్టర్ కే.వెంకట రమణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ గడప గడపకు మన ప్రభుత్వం, స్పందన, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ సంకల్పం, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై మున్సిపల్ కమీషనర్లు, ఆర్.డి.ఓ లు, తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, పంచాయితీ రాజ్ అధికారులు, హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రాదాన్యత అంశంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాలో భాగంగా వచ్చిన అర్జీలను ప్రతిరోజు సంబంధిత అధికారులు లాగిన్ అయి ఏవైనా పెండింగ్ ఉంటే వాటి ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు పొంది వాటిని ప్రారంభించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల విషయంలో 100 శాతం పురోగతి ఉండాలని అన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఈ ఉగాదికి 5 లక్షల గహప్రవేశాల కార్యక్రమం ఉన్నందున సంబంధిత అధికారులు గడువులోగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత గల భవనాలను స్టేజి వారిగా పనులలో పురోగతి సాధించి పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ , డి ఆర్ డి ఎ, పి.డి. జ్యోతి, డ్వామా పిడి శంకర్ ప్రసాద్, సి.పి.ఓ అశోక్ కుమార్ రెడ్డి, ఆర్ .డబ్ల్యు.ఎస్ అధికారి విజయ్ కుమార్,ఐసీడీఎస్ పీడీ జయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పేదలకు మంజూరు చేసిన లే ఔట్ లలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని, ప్రభుత్వ ప్రాధాన్యతా పథకం అనేది గుర్తుంచుకుని లే ఔట్ ఇంచార్జులు పనిచేయాల్సి వుంటుందని అలసత్వం సహించేది లేదని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో తిరుపతి నగరపాలక పరిధిలో మంజూరు అయిన గహాలు, ఇంటి స్థలాలు కేటాయింపు పై జిల్లా కలెక్టర్ , నగరపాలక కమిషనర్ అనుపమ అంజలి , తిరుపతి ఆర్డీఓ , హౌసింగ్ లే ఔట్ ఇంచార్జులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ సూచిస్తూ లే ఔట్ ఇంచార్జులు మరోమారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పేదలకు కేటాయించిన గహాలు ఎం. కొత్తపల్లి, చిందేపల్లి, సూరప్పకాశం, కల్లూరు, జి పాలెం లే అవుట్ లలో ప్రారంభంకానివి, సూరప్పకాసం, జిపాలెం లోని సుమారు 800 కోర్టు కేసులు తదితర వాటి మినహా మిగిలిన అన్ని ఇళ్ళ స్థలాలలో మార్కింగ్ చేసి పునాదులు వేసే విధంగా రానున్న జనవరి 15 నాటికి జియో టాగింగ్ చేపట్టి అన్ని గహ నిర్మాణాలు ప్రారంభించాలని , నిర్మాణాల్లో వున్న వాటి స్టేజ్ కన్వర్షన్ వేగవంతంగా జరగాలని అన్నారు. ఈ సమీక్షలో ఆర్డీఓ కనక నరసా రెడ్డి , హౌసింగ్, నరేగా పిడి శ్రీనివాస ప్రసాద్ , ఈఈ చంద్ర శేఖర్ బాబు , తహసిల్దార్లు వెంకటరమణ, శివప్రసాద్, ఉదయ్ సంతోష్, నగరపాలక డిప్యూటి కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కార్మికుల సంక్షేమమే మా ధ్యేయమని, వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు, డ్రైవర్ లకు బట్టలు, నూనె, చెప్పులు, సోపులతో కూడిన కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరపాలక సంస్థ లో పనిచేస్తున్న 1392 మంది పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లకు ఒక్కొక్కరికి 3100 రూపాయల విలువ చేసే బట్టలు, నూనె, చెప్పులు, సోపులు సుమారు 43 లక్షల రూపాయలు వెచ్చించి అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాదీ సంక్రాంతి సందర్భంగా కార్మికులకు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇవి కూడా ఎంతో నాణ్యతగా ఇస్తున్నామన్నారు. కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు అహర్నిశలు కషి చేస్తున్న కార్మికులకు కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు.

అందులో భాగంగానే సంక్రాంతి పర్వదినాన వారికి బట్టలు, సోపులు, నూనె, చెప్పులు, మగవారికి ప్యాంటు, షర్టు, ఆడవారికి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, ఆర్.ఓ.కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమ సారధి జగనన్న



ప్రజాశక్తి-శాంతిపురం: భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అందించి సంక్షేమ సారధిగా పేరు తెచ్చుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్, జడ్పిటిసి సభ్యులు శ్రీనివాసులు పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం మండల పరిధిలోని 121పెద్దూరు,, కనికర, కెనమాకులపల్లి గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పింఛన్ల పెంపు వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ తన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కులం,మతం,ప్రాంతం., పార్టీలు ,ప్రాంతాలు చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందాలని నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర మాట్లాడుతూ టీడీపీ హయాంలో సుమారు 100 కు పైగా పథకాలను ప్రవేశపెట్టినా ప్రజలు మాత్రం ఆ పథకాల నుంచి లబ్ధి పొందలేదని తెలిపారు. అభివద్ధి పథకాలు పేరు చెప్పి తమ పార్టీ కార్యకర్తలు, నేతలకు లబ్ధి చేకూర్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గ ప్రజలపై ఎంతో అభిమానంతో అడిగిన నిధులు సమకూర్చి అభివద్ధికి తోడ్పడుతున్నారన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలలో లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ టీవీ పట్టాభి, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ జె.ఎం. కష్ణమూర్తి, కోఆప్షన్ సభ్యుడు బి.నిసార్, పీఏసీఎస్ అధ్యక్షుడు మునిరత్నం, ఎంపీడీవో హేమమాలిని, సర్పంచులు వెంకట్రాంరెడ్డి, ఏవి జయరాం, ఎంపీటీసీ సభ్యుడు రాజప్ప పంచాయతీ కార్యదర్శులు , గ్రామ సచివాలయ సిబ్బంది. వైసీపీ నేతలు జగదీష్, మంజునాథ్ రెడ్డి, విజయ్ కుమార్, రమేష్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కోసమే సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి సోమల: ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు సిఎం వైఎస్ జగన్ పక్షానే ఉన్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సోమల మండలంలో మూడో రోజు పల్లెబాట కార్యక్రమం లో భాగంగా మండలం లోని ఇరికిపెంట, నెల్లిమంద, కందూరు, తమ్మినాయునిపల్లి పంచాయతీల పరిధిలోని 37 పల్లెల్లో పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని చిన్న చిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలంలో మొత్తం మూడు రోజుల్లో ఇప్పటివరకు 126 పల్లెలు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు సిఎం వైఎస్ జగన్ వైపే ఉన్నారని అన్నారు. కేవలం పేదరికాన్ని రూపుమాపాలనే ఒక నిస్వార్థ ఆలోచనతో సిఎం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారని, అనేక దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం లో ఈ స్థాయిలో అభివద్ధి సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివద్ధి కోసం ఏ పని అడిగినా, ఏ ప్రాజెక్టు ప్రతిపాదించినా వాటికి వెంటనే ఆమోదం తెలుపుతున్నందుకు సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం లో దాదాపు ప్రతి ఇంటికి పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు తనను నేరుగా కలసి, వారి సమస్యలు తెలపాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నామని స్పష్టం చేశారు. మండలం లోని ఇరికిపెంటలో వెల్నెస్ సెంటర్ నూతన భవనం, తమ్మినాయనిపల్లిలో ఆర్.ఓ ప్లాంటును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు రెడ్డప్ప, భాష మసూద్, సురేంద్ర రెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-రామకుప్పం: గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. శుక్రవారం 89 పెద్దూరు, ఆరిమానిపెంట గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకున్నారు. వివిధ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్లు మల్లిక గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

9న రూ.300 టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

తిరుమల : శ్రీవారి దర్శనానికి సంబంధించి జనవరి 12 నుంచి 31వ తేదీ వరకు, ఫిబ్రవరి నెలకు గాను రూ.300 టికెట్ల ఆన్‌లైన్ కోటాను జనవరి 9న ఉదయం 10 గంటలకు టిటిడి విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

ఎమ్మెల్యేకు శోభారాణి కృతజ్ఞతలు



ప్రజాశక్తి-ఓజిలి: మండలంలోని మానమాల గ్రామానికి చెందిన ఉచ్చూరు శోభారాణి నాయుడుపేట ఏఎంసీ ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ను ఓజిలిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కలిసి సన్మానించారు. నాయుడుపేట ఏఎంసీలో తమకు ప్రాధాన్యత కల్పించి తమపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి మృతి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: వైసీపీ సీనియర్ నాయకుడు బుట్రెడ్డి దామోదర్‌రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతిచెందారు. తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే జి.వి శ్రీనాథరెడ్డి, ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, వైసీపీ నాయకులు గోటూరు లోకనాధరెడ్డి, కూరపర్తి మహేందర్ రెడ్డి, సర్పంచులు భూపాల్, శంకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, మనోహర్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

స్వర్ణముఖి సుందరీకరణలో వేగం పెంచండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్వర్ణముఖి నది ప్రక్షాళన, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణముఖి నది సుందరీకరణ పనులను పరిశీలించారు. కరకట్ట బలోపేతం, బ్యూటిఫికేషన్ పనులు ఎప్పుడు పూర్తవుతాయో చెప్పాలని అధికారులను అడిగారు. పనుల్లో నాణ్యత, వేగం పెంచి నిర్దేశిత కాలంలోపు పూర్తి చేయాలని చూపించారు. గత 30 సంవత్సరాల్లో ఆ నాటి పాలకుల నిర్లక్ష్యంతో స్వర్ణముఖి కరకట్ట అధ్వానంగా తయారైందనీ, అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మొదటి కర్తవ్యంగా స్వర్ణముఖి ప్రక్షాళనకు పూనుకున్నానని గుర్తు చేశారు. త్వరలోనే సుందరమైన స్వర్ణముఖి నదిని శ్రీకాళహస్తి ప్రజలు చూస్తారని కితాబిచ్చారు.

కమ్మనపల్లిలో వైద్య సేవలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కమ్మనపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్యసేవలు అందించారు. డాక్టర్ విజయ్ చంద్ర మాట్లాడుతూ గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. జ్వరాల పడకుండా ఉండాలన్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్, గుండె జబ్బులకు దూరం కావాలంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది సావిత్రి, ఏఎన్ఎం ఆశ వర్కర్ పాల్గొన్నారు.

చప్పిడిపల్లెలో పారిశుధ్య పనులు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:

మండలంలోని చప్పిడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జంగాల అగ్రహారం గ్రామంలోని మురుగునీటి కాలువలను శుక్రవారం శుభ్రం చేయించారు. మురుగునీరు బయటకు పోకుండా ఉండటంతో సర్పంచ్ విజయ స్పందించి వెంటనే పనులు చేయించారు. ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారాలను వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

యువత డ్రగ్స్‌కు బానిసవ్వొద్దు : సిఐ



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఇస్కాన్ గ్రౌండ్లో అలిపిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్బన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువతరానికి క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దఢంగా ఉంటుందన్నారు. అలాగే యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతుందన్నారు. డ్రగ్స్ వాడొద్దని, దానివల్ల ప్రాణానికి హానికరమని తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయచంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం నరేంద్ర, సిపిఎం నగర కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తిరుపతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం క్రికెట్ స్టేడియానికి 120 కోట్ల రూపాయల తో నిర్మించాలని ప్రతిపాదన చేసింది. అయినా అవి కార్యరూపం దాల్చలేదు అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. ఇలాంటివి అనేక టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువతకు మంచి ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వేణు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చరణ్ , నాయకులు విజయ్, విశ్వనాథ్, గౌతమ్, జ్యోతి, ఈశ్వర్, చందు, అనిల్, ఈశ్వర్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు



ప్రజాశక్తి-తిరుమల: దేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి సంక్షేమ అభివద్ధి జగన్ చేస్తున్నారని, ఇల్లు లేని నిరుపేదలు ఈ రాష్ట్రంలో ఉండకూడదన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.శుక్రవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సంతప్తిగా ఉన్నాయని గడప గడప కార్యక్రమంలో తెలుస్తోందని, ఇంతా మంచి పాలన జరుగుతున్న ప్రతిపక్షాలకు రాక్షస పాలన లాగా కనబడుస్తోందని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి,వైజాగ్ తెదేపా ఎమ్మెల్యే, ఎంపి గోరంట్ల మాధవ్, తెలంగాణ ఎంపీ దామోదర్‌రావు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

లారీతో సహా దొంగ అరెస్టు

ప్రజాశక్తి-రేణిగుంట: లారీ డ్రైవర్ అని చెప్పి లారీని అపహరించిన కేసులో దొంగను రేణిగుంట పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈనెల మూడో తేదీన సోమయ్య అనే వ్యక్తి లారీలో ఇనుప కమ్మీలు వేసుకొని గన్నవరం నుంచి తిరుపతికి బయలుదేరాడు. నాయుడుపేట వద్ద కష్ణా జిల్లాకు చెందిన అనిల్ అనే వ్యక్తి తాను లారీ డ్రైవర్ అని చెప్పి రేణిగుంటలో తనకు పని ఉందని లారీ ఎక్కాడు. సోమయ్యకి రాత్రి 10.30 గంటలకు ఆకలి వేయడంతో లారీ గురవరాజుపల్లి సమీపంలో నిలిపి టిఫిన్ తినడానికి వెళ్లాడు. దీంతో అనిల్ లారీని అపహరించాడు. వెంటనే బాధిత డ్రైవర్ సోమయ్య పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. శుక్రవారం ఉదయం నాయుడుపేట సమీపంలోని మేలకొల్లు పెట్రోల్ బంక్ వద్ద అనిల్ కుమార్ ను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న లారీని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఈశ్వరయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ఆచార్య రాజారెడ్డి



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ప్రస్తుతం ఉన్న ఆచార్య దువ్వూరు జమున పదవీకాలం ఈనెల 7 తేదీతో ముగియనుంది. దీనితో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల ఉపకులపతుల పదవులు ఖాళీగా ఉండటంతో ఇంచార్జను నియమించింది. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్యకే రాజారెడ్డి ని ఇంచార్జ్ ఉపకులపతిగా నియామక ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆచార్య దువ్వూరు జమున ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల కాలంలో బోధన, పరిశోధన రంగాల్లో విస్తతంగా అభివద్ధిని సాధించి జాతీయస్థాయి నాకు కమిటీచే ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించింది. అదేవిధంగా వర్సిటీలో వారం రోజులపాటు దక్షిణ ప్రాంత అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాలను విజయవంతంగా ఆమె ఆధ్వర్యంలోనే ముగిసాయి. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విజయవంతమైన ఉపకులపతిగా ఆచార్య జమున పేరు గడించారు. నేటితో ఆమె పదవి కాలం ముగియడంతో మహిళా వర్సిటీ ఇంచార్జ్ ఉపకులపతిగా ఆచార్య రాజారెడ్డి ని నియమించడం జరిగింది.

ప్రమాదంలో యువకుడి మృతి



ప్రజాశక్తి-వరదయ్యపాలెం:

అతివేగంతో ద్విచక్రవాహనం నడిపి ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం గిరిజన కాలనీకి చెందిన కందిల వెంకటేష్ కుమారుడు ఉపేంద్ర (19) పెయింటింగ్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం సాయంత్రం సుమారు మూడు గంటల ప్రాంతంలో కారిపాకం ఎస్టీ కాలనీలోని తమ బంధువులు ఇంటికి వేగంతో వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.